# KKR & KSR INSTITUTE OF TECHNOLOGY & SCIENCES

(APPROVED BY AICTE, NEW DELHI | AFFILIATED TO JNTUK, KAKINADA | "A" GRADE BY NAAC | ACCREDIATED BY NBA)

**VINJANAMPADU (VIL), VATTICHERUKUR (MD), GUNTUR (DT), A.P. INDIA – 522017**

## PHOTOGRAPHS & MEDIA COVERAGE CLIPS













ఈనాడు

epaper.eenadu.net

# దత్తత గ్రామాల్లో సర్వే ప్రారంభం

**వింజనంపాడు (వట్టిచెరుకూరు), న్యూస్‌టుడే:** మండలంలోని వింజనంపాడులోని కిట్స్ ఇంజినీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం విద్యార్థులు చేపట్టిన ఉన్నత భారత్ అభియాన్ సర్వే కార్యక్రమాన్ని కళాశాల ఛైర్మన్ కోయి సుబ్బారావు గురువారం రాత్రి ప్రారంభించారు. ఇటీవల వింజనంపాడు, అనంతవరప్పాడు, పుల్లడిగుంట, సౌపాడు, పల్లపాడు, కొర్నెపాడు గ్రామాలను ఎన్ఎస్ఎస్ విద్యార్థులు దత్తత తీసుకున్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగా ప్రాథమిక దశగా వింజనంపాడులో విద్యార్థులు ఇంటింటికి తిరిగి సామాజిక సమస్యలను గుర్తించారు. శుక్రవారం కార్యక్రమం అనంతవరప్పాడులో కొనసాగింది. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త రాఘవరావు మాట్లాడారు. తమ దృష్టికి వచ్చిన సమస్యలను కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని వెల్లడించారు. వింజనంపాడులోని జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులకు కిట్స్ విద్యార్థులు కంప్యూటర్ విద్య బోధిస్తున్నారని ఆయన ఈ సందర్భంగా గుర్తుచేశారు. కార్యక్రమంలో కిట్స్ కార్యదర్శి కోయి శేఖర్ పాల్గొన్నారు.

గ్రామస్థులను సమాచారం అడుగుతున్న కిట్స్ విద్యార్థులు

Date : 21/12/2019 EditionName : ANDHRA PRADESH( GUNTUR CITY, PRATHIPADU ) PageNo : Page 02

# KKR & KSR INSTITUTE OF TECHNOLOGY & SCIENCES

(APPROVED BY AICTE, NEW DELHI| AFFILIATED TO JNTUK, KAKINADA |"A" GRADE BY NAAC |ACCREDIATED BY NBA)

**VINJANAMPADU (VIL), VATTICHERUKUR (MD), GUNTUR (DT), A.P. INDIA – 522017**

## PHOTOGRAPHS & MEDIA COVERAGE CLIPS












ఈనాడు
epaper.eenadu.net

ఆయన వెంట వీఆర్వో భార్గవి, వైకాపా నాయకులున్నారు.

### కిట్స్ దత్తత గ్రామాల్లో ముగిసిన సర్వే

**వట్టిచెరుకూరు, న్యూస్‌టుడే:** మండలంలోని కిట్స్ ఇంజినీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు దత్తత తీసుకున్న వింజనంపాడు, అనంతవరప్పాడు, సౌపాడు, కొర్నెపాడు, పల్లపాడు గ్రామాల్లో చేపట్టిన ఉన్నత భారత అభియాన్ సర్వే మంగళవారం ముగిసింది. అన్ని గ్రామాల్లో కలుషిత తాగునీరు, అధ్వాన మురుగు కాల్వలు, వెలగని వీధి దీపాలు, పారని సాగునీరు, దోమల ఎద్దడి వంటి సమస్యలు తిష్టవేసినట్లు గుర్తించామని విద్యార్థులు తెలిపారు. ఈ సమస్యల సాధనకు తమ వంతు కృషి చేస్తామన్నారు. కిట్స్ ఎన్ఎస్ఎస్ విద్యార్థుల సమన్వయకర్త రాఘవరావు సర్వేను పర్యవేక్షించారు. కళాశాల ఛైర్మన్ కోయి సుబ్బారావు, కార్యదర్శి కోయి శేఖర్, ప్రిన్సిపల్ పి.బాబు హాజరయ్యారు.

పల్లపాడులోని ఓ ఇంట్లో గృహిణితో వివరాలు తెలుసుకుంటున్న విద్యార్థులు

Date : 25/12/2019 EditionName : ANDHRA PRADESH PageNo : 01

**UBA CELL Coordinator**
**KITS, Guntur**